ఆరోగ్య కేంద్రంలో మహిళా కార్యక్రమం

స్త్రీలను పరీక్షిస్తున్న వైద్యులు

జగిత్యాల, మే 14 : జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వ హించారు. అందులో భాగంగా, స్త్రీ సంబంధిత ప్రత్యేక చికిత్స, ఆంకాలజిస్ట్ కన్సల్టేషన్, వీఐఏ, క్యాన్సర్ ట్రీట్‌మెంట్, అల్ట్రాసౌండ్, మెమోగ్రామ్, పెప్సీమియం, తదితర పరీక్షలు నిర్వహించారు. ప్రతి మంగళ వారం ఆరోగ్య మహిళ దినంగా పరిగణిస్తామని, డిప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్ రెడ్డి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య రాణి తెలిపారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది, టెక్నీషియన్స్, రామచంద్రం తదితరులు ఉన్నారు.

కళాశాల్లో చేరికకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, మే 14 : 2024-25 విద్యా సంవత్సరానికి కార్పొరేట్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, డిసేబుల్డ్ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి మంగళవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. పదో తరగతిలో 7.0 జీపీఏ ఆపైన గ్రేడ్ సాధించిన విద్యార్థులు అర్హు లన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు, ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు దరఖా స్తులు చేసుకోవచ్చన్నారు. కార్పొరేట్ కాలేజీల్లో ప్రవేశాల కోసం ఈనెల 15నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకునే విద్యా ర్థులు ఈపాస్ వెబ్ http\\telanganaepass.cgg.gov.in నందు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుతోపాటు 10వ తరగతి మెమో, కుల ఆదాయం సర్టిఫికెట్స్, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్‌కార్డ్ నంబర్, ఫొటో, 4వ తరగతి నుంచి 10 వరకు స్టడీ సర్టిఫికెట్లను జతపర్చాలని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మెట్‌పల్లి, మే 14: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ చైర్‌పర్సన్ పావని అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. గతేడాది పార్లమెంట్ ఆమోదించిన న్యాయ సన్నిహిత బిల్లు, భారతీయ సాక్ష్య బిల్లు, నాగరిక్ సురక్షా సన్నిహిత బిల్లులపై న్యాయాధికారులు, ప్రజలు, కక్షిదారులు కూడా అధ్యయనం చేసి అవగాహన పెంచుకో వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇక్కడ ఏపీపీ మాధవి, బార్ అసోసియేషన్ అధ్య క్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు ఎల్ముల రాంబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా 1) కస్తూరి రజిత W/o. సంతోష్‌కుమార్ 2) కస్తూరి సంతోష్ S/o. సత్యయ్య, ఇద్దరి నివాసం: కామునికుంట, కోరుట్ల టౌన్ & మం॥ జగిత్యాల జిల్లా గారు జగిత్యాల టౌన్‌లోని మౌతె గ్రామంలోని సర్వేనెం. 413/ఇ, లో విస్తీర్ణం : 180.26 చ.గ.ల స్థలమును ఆరె సుమిత్ర W/o. రంజిత్‌కుమార్, R/o. కొత్తవాడ, జగిత్యాల టౌన్ గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 4456/2019 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి ప్లాటుకు హద్దులు: తూర్పు:18ఫీట్ల రోడ్, పడమర: తడుక మంజుల గారి ఇల్లు నెం. 5-24/11/1 & ఉప్పరి రాజు గారి ఇల్లు నెం. 5-24/11, ఉత్తరం: బాలె లక్ష్మినారాయణ గారి ఖాళీ స్థలం దక్షిణం: మైన గంగాధర్, మైన సుధాకర్ గారల ఖాళీస్థలం. పై ప్రాపర్టికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేలీడీడ్ నెం.795/2016 గల దస్తావేజు పోయినదని కస్తూరి రజిత, కస్తూరి సంతోష్ గారలు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజులు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. మరియు ఇట్టి దస్తావేజు దొరికిన వారు అందజేయగలరు.

సం/- కస్తూరి ప్రకాష్, అడ్వకేట్
ఇ.నెం. 2-10-1292,జ్యోతినగర్,
కరీంనగర్ సెల్: 9985638238

18న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

మెట్‌పల్లి, మే 14: పట్టణంలోని మినీ స్టేడియంలో ఈనెల 18న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తు న్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మంగళవారం తెలిపారు. అండ ర్-8,10,12,14,16,20 ఏళ్లలోపు విద్యార్థులకు 300 మీటర్లు, 400 మీ టర్లు రన్నింగ్, లాంగ్ జంప్, స్టాం డింగ్ బ్రాడ్ జంప్ విభాగాల్లో పోటీ లను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అక్రమ వెంచర్లు.. ఆదాయానికి గండి

- కొడిమ్యాలలో గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా చేసిన ప్లాట్లు

అప్పారావుపేట గ్రామంలో అక్రమంగా వెలిసిన వెంచర్

అనుమతి లేకుండా కడుతున్న కట్టడం

కొడిమ్యాల, మే 14 : గ్రామ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తప్పనిసరిగా గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవాలి. గ్రామ పంచాయతీ వారు వ్యాపారాన్ని బట్టి నిబంధనలకు అనుగుణంగా పన్ను విధిస్తే అనంతరం సదరు వ్యక్తులు తమ వ్యాపారాన్ని ప్రారంభించడానికి అనుమతి ఉంటుంది. కానీ కొడిమ్యాల మండలంలోని అప్పారావు పేట గ్రామంలో ఎలాంటి అనుమతులు తీసు కోకుండా, టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమ తులు తీసుకోకుండా రియల్టర్లు అక్రమంగా వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. దర్జాగా ఆర్ అండ్‌బీ రోడ్లను ఆనుకొని ఉన్న స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు.

గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి

మండలంలోని అప్పారావుపేట గ్రామంలో 460, 461, 462, 463, 397, 453 సర్వే నంబర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లను విక్రయిస్తున్నారు. దాదాపు 30 ఎక రాల్లో ప్లాటింగ్ నిర్వహించగా గ్రామ పంచ యతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకో లేదు. దీంతో గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి పడుతున్నది. 10 శాతం భూమి కేటా యించాల్సి ఉండగా రియల్టర్లు, తెలివిగా ధరణి పోర్టల్‌లో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయించడంతోపాటు ఇటీవలే కొత్త ఆలోచ నకు తెరలేపారు. ధరణి పోర్టల్‌లో ఉన్న భూమికి నాలా కన్వర్షన్‌కు డబ్బులు కడుతు న్నారు. దీని ద్వారా ఆటోమేటిక్‌గా ధరణిలో ఉన్న భూమి సర్వే నంబర్ మల్యాల సబ్ రిజి స్ట్రేషన్ కార్యాలయానికి బదిలీ అవుతుంది. దీంతో గ్రామ పంచాయతీకి ఎలాంటి సంబం ధం లేకుండా భూములను రిజిస్ట్రేషన్ చేయి స్తున్నారు. కాగా గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి లేదు అనే వాల్ రైటింగ్‌పై రియల్టర్లు కలర్ వేసి చెరిపేశారు.

డబుల్ బెడ్ రూం ఇల్లే ఆఫీస్ రూం

అప్పారావుపేట గ్రామ శివారులో డబుల్ బెడ్రూం ఇడ్ల సమీపంలో ఏర్పాటు చేసిన వెంచర్లో రియల్టర్ ఏకంగా డబుల్ బెడ్రూం



పంచాయతీ వారు రాసిన వాల్ రైటింగ్

ఇల్లును కార్యాలయంగా వాడుతున్నాడు. ఇంట్లో కూర్చొని లావాదేవీలు చేస్తున్నాడు. గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్ట డంతో పాటు కరెంట్‌ను అనుమతి లేకుండా వాడుతున్నాడు.

అనుమతి లేకుండా ప్లాట్లు చేయద్దు

అప్పారావుపేట గ్రామ పంచాయతీ కార్యా లయం పరిధిలో వెంచర్లు ఏర్పాటు చేస్తు న్నారు. సంబం ధిత వ్యక్తులు కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతి తీసుకో లేదు. పంచాయతీ పరిధిలోని 397, 461,462, 463, 453 సర్వే నంబర్లలో ప్లాటింగ్ చేస్తున్నారనే సమాచా రంతో అక్కడికి వెళ్లి పాతిన ఖనిలను తొల గించాం. వాల్స్‌పై రైటింగ్ రాయించాం. ఎవరు కూడా అనుమతులు లేకుండా ప్లాటింగ్ చేయరాదు. అమ్మడం, కొనడం చేయకూడదు.

-స్రవంతి, పంచాయతీ కార్యదర్శి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేశా

మా గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాటింగ్ చేస్తూ పంచాయతీ ఆదా యానికి గండి కొడుతున్నారని తెలిసింది. కలె క్టర్, డీఎల్పీవో, ఎంప డీడీవో, పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశా. కానీ అధికా రులు వారిపై చర్యలు తీసుకోలేదు. దీనిపై త్వరలో హైదరాబాద్ పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శికి మానహ క్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తా. గ్రామస్తుల మంతా త్వరలో కార్యాచరణ రూపొందించు కొని పూడూర్ రహదారిపై ఆందోళన చేస్తాం.

-బండ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్, అప్పారావుపేట

పెద్దల హస్తంతోనే ప్లాట్ల విక్రయం

మా గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి నాయ కుల సపోర్ట్‌తోనే జరు గుతుంది. ఇటీవల డబుల్ బెడ్రూం ఇండ్ల సమీపంలో అక్రమ నిర్మాణాలు ఆపాలని పంచాయతీ కార్యద ర్శికి, గ్రామ ప్రత్యేకాధి కారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పైగా పెద్దల హస్తం ఉందని అందులోకి వెళ్ల వద్దని ఉచిత సలహాలు ఇస్తున్నారు. పై అధికారులు స్పందించాలి లేకుంటే గ్రామస్తులందరం రాస్తారోకో చేస్తాం.

-రేకులపల్లి గంగారెడ్డి, రైతు, అప్పారావుపేట

పూలదారిలో ఆహ్లాదకర ప్రయాణం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు చేపట్టిన హరితహారం సత్ఫలితాలనిచ్చింది. హరితహారం ప్రారంభం నుంచి నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. హరితహారంలో నాటిన పూల మొక్కలు ఇప్పుడు నీడతోపాటూ పూలబాటలుగా మారి ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. కోరుట్ల - నాగులపేట రహదారికి ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు ఏపుగా పెరిగి చెట్టు నిండా పూలతో ఇలా స్వాగతం పలుకుతున్నాయి.

-కోరుట్ల, మే 14

మార్కెట్లో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, మే 14 : జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళ వారం మక్కలకు క్వింటాలుకు రూ.1600 - 2108 చొప్పున ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి టీ రాజశేఖర్ తెలిపారు. ఎంటీయూ 1010 రకం ధాన్యానికి రూ.1800-1970, జైశ్రీరాం రూ.2001-2329, నువ్వులు రూ.11,811-11,811, పెసర్లు రూ.3 300-3300 చొప్పున ధరలు పలికినట్లు వివరించారు.

యువకుడి రక్తదానం

కోరుట్ల, మే 14: పట్టణంలోని ఒక దవా ఖానలో చికిత్స పొందుతున్న మహిళకు శస్త్ర చికిత్స కోసం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. తన మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న సంస్కృతి సేవా సమితి సభ్యుడు శివ వర్దన్ మెట్‌పల్లిలోని బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తం అందించాడు. రక్త దాతను సమితి సలహాదారు అమెర్, రోగి బంధువులు అభినందించారు.

కారును ఢీకొన్న మరో కారు

- ఇద్దరికి గాయాలు

మేడిపల్లి, మే 14 : మేడిపల్లి మండల కేంద్రంలోని అయిల్‌మిల్ సమీపంలో జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న మరోకారును ఢీకొని పల్టీ కొట్టింది. దీంతో కారులోని వారికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ శ్యామ్ రాజ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివ రాల ప్రకారం, మెట్‌పల్లి పట్టణానికి చెందిన బర్ల దివాకర్ తన భార్య, పిల్లలతో కలిసి కొండగట్టులోని అంజన్న స్వామి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణమయ్యాడు. మేడి పల్లి మండల కేంద్రంలోని ఆయిల్ మిల్ సమీపంలో జాతీయ రహదా రిపై కమ్మరిపల్లి మండలం కోనస ముద్రం గ్రామానికి చెందిన మేకల వాసుదేవ్ కారులో జగిత్యాల వైపు అతివేగంగా వెళ్తూ మరో కారును ఢీకొట్టాడు. కారు పల్టీలు కొట్టగా, బర్ల దివాకర్, కుమారులు ఉదయ్, కిరణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు బర్ల దివాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్యామ్ రాజ్ తెలిపారు.

స్ట్రాంగ్‌రూములకు చేరిన ఈవీఎంలు

కలెక్టరేట్, మే 14 : ఓటర్ల తీర్పును తమలో నిక్షిప్తం చేసుకున్న ఈవీఎంలు జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూములకు చేరాయి. పోలింగ్ ముగిసిన అనంతరం వాటిని పటిష్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు కేంద్రం ఎస్సారార్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములకు తరలించారు. కరీంనగర్ పార్లమెంట్ పరి ధిలోని కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో విని యోగించిన ఈవీఎంలను సోమవారం అర్ధరాత్రి వరకు చేర్చారు. జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పర్యవేక్షణలో మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. ఈప్రకియను డీఈవోతో పాటు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్‌కుమార్ కూడా పర్యవేక్షించారు. ఈవీఎంల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గా లకు చెందిన ఈవీఎంలను ఆయా సెగ్మెంట్ల వారీగా తరలించారు. అనంతరం సిబ్బంది స్ట్రాంగ్‌రూము లకు తాళాలు వేసి, సీల్ చేశారు. ఈసందర్భంగా డీఈవో పమేలా సత్పతి మాట్లాడుతూ, ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారదర్శకంగా ఎన్ని కల ప్రక్రియను ముగించినట్లు వెల్లడించారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకి రణ్, శిక్షణ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌నగర్‌లోని తన ఇంట్లో కార్యకర్తలు, అభిమానులతో సరదాగా మాట్లాడుతూ టీ తాగుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

చైతన్యపురిలో అల్లుడితో కలిసి బైక్‌పై వెళ్లి బేకరీలో స్నాక్స్ తింటున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

సరస్వతినగర్‌లోని తన నివాసంలో సరదాగా గడుపుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావు

అభ్యర్థుల రిలాక్స్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దాదాపు నెల రోజులకు పైగా బిజీ బిజీగా గడిపిన అభ్యర్థులు సోమవారం పోలింగ్ ముగియడంతో రిలాక్స్ అయ్యారు. మంగళవారం తమ ఇళ్లలోనే కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో సరదాగా గడిపారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భగత్‌నగర్‌లోని తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి టీ తాగుతూ పోలింగ్ సరళి, ఎక్కడెక్కడ ఎంత శాతం నమోదు అయిన విషయాలపై చర్చించారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ చైతన్యపురిలో తన మేనల్లుడితో కలిసి బైక్‌పై ఓ బేకరీకి వెళ్లి స్నాక్స్ తింటూ సరదాగా గడిపారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సరస్వతినగర్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి మామిడి పండ్లు తింటూ కబుర్లు చెప్పుకుంటూ గడిపారు.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కరీంనగర్

చెట్టును ఢీకొన్న కారు

- ప్రమాదంలో మేడిపల్లి మాజీ వైస్ ఎంపీపీ అల్లుడు సృజన్‌రావు మృతి

మేడిపల్లి మండల కేంద్రంలో జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న కారు, ఇన్‌సెట్లో ఎన్నమనేని సృజన్‌రావు (ఫైల్)

మేడిపల్లి, మే 14 : మేడిపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారి సురభి రైస్ మిల్ సమీపంలో మంగళవారం ఉదయం కారు ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొని సృజ న్‌కుమార్ మృతి చెందినట్లు ఎస్ఐ శ్యామ్ రాజ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దొనకంటి వేణుగోపాల్‌రావు అల్లుడు మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన ఎన్న మనేని సృజన్‌కుమార్ (46) మంగళవా రం ఉదయం 3.30 గంటల సమయంలో కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామం నుంచి మేడిపల్లి వైపు కారులో వెళ్తున్నా డు. ఈక్రమంలో సురభి రైస్‌మిల్ సమీ పంలో జాతీయ రహదారి పక్కన చెట్టును ఢీకొన్నాడు. ఆయనకు తీవ్రగాయాలు కాగా స్థానికుల ద్వారా సమాచారం తెలు సుకున్న కుటుంబసభ్యులు చికిత్స కోసం జగిత్యాల పట్టణంలోని ఆరోగ్య హాస్పిట ల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ మృతి చెందాడు. సృజన్‌కుమార్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. సృజన్‌కు మార్ భార్య ప్రణవిరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు.

నాయకుల నివాళి

మేడిపల్లిలో సృజన్‌రావు పార్థివ దేహానికి విప్ ఆదిశ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సంజ య్‌కుమార్, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు పూలమాల వేసి నివాళు లుర్పించారు. అంతిమయాత్రలో కరీంన గర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ

జగిత్యాల, మే 14 : సృజన్ రావు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను జిల్లా ప్రభుత్వ ప్రధాన దవాఖానలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు పరామర్శించారు. సృజ న్‌రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద తీరును అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో సృజన్‌రావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న విప్ ఆదిశ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

లాఠీచార్జి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల రూరల్, మే14 : ఉపాధ్యా యులపై లాఠీచార్జి చేయించిన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో రెమ్యూనరేషన్ ఇవ్వాలని అడిగిన ఉపా ధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జి చేయించడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచ ర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, ఆనందరావు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజును కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన రెమ్యూనరేషన్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల టౌన్, మే 14 : సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్‌లో పార్లమెంట్ ఎన్ని కల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబం ధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించా లని అడిగినందుకు ఉపాధ్యాయులపై లా ఠీఛార్జి చేయడం దారుణమని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లా యీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర మహేశ్, సర్వ సతీశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు. కార్యక్రమంలో కోశాధికారి గొల్లపల్లి మహేశ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్, బోగ శ్రీనివాస్, జనార్దన్, వీరబత్తిని శ్రీనివాస్, బండారి నితీశ్, వంశీ, రవి, సుధాకర్, శంకర్, సాయిరెడ్డి, అజయ్, శ్రీనివాస్, విజయ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో గడ్డి కట్టల దగ్ధం

మోరపల్లిలో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

జగిత్యాల రూరల్, మే 14 : జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామం లో బేతి రామ్మోహన్ రెడ్డికి చెందిన కొట్టం లో ఉన్న గడ్డికట్టలకు మంగళవారం ప్ర మాదవశాత్తు నిప్పంటుకుని అగ్ని ప్రమా దం సంభవించింది. అగ్నిమాపక కేంద్రా నికి సమాచారం అందించడంతో సంఘ టన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో రూ.లక్షా యాభై వేల విలువ చేసే గడ్డికట్టలు అగ్నికి ఆహుత య్యాయి. ఫైర్ సిబ్బంది ఇన్‌చార్జి ఫైర్ అధి కారి మధు, ఫైర్‌మన్ రవీందర్, డ్రైవర్ ఆపరేటర్ మల్లేశం, ఫైర్‌మెన్లు శ్రీనివాస్, మహర్షి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'హెచ్‌కేఆర్' నిర్లక్ష్యం.. వాహనదారులకు ప్రాణసంకటం

కొత్తపల్లి వద్ద రాజీవ్ రహదారిపై ఉన్న లారీ

తిమ్మాపూర్, మే 14: రాజీవ్ రహదా రిపై చెడిపోయి నిలిచిపోయిన లారీని వారం గడుస్తున్నా తొలగించకపోవ డంతో వాహనదారులకు ప్రాణసంక టంగా మారింది. రోడ్డు ప్రమాదాల నివా రణకు హెచ్‌కేఆర్ రోడ్ లైన్స్ సంస్థ తీసు కుంటున్న చర్యలను చెప్పకనే చెబుతు న్నది. హైదరాబాద్ టూ కరీంనగర్ వైపు వెళ్లే రోడ్డుపై కొత్తపల్లి స్టేజీ వద్ద వారం క్రితం లారీ మరమ్మతులకు గురవగా, వాహనదారులు దగ్గరకు వచ్చే వరకు గమనించలేని పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలో కరీంనగర్ వైపు వెళ్తున్న పలు వురు ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కింద పడి గాయాల పాలవుతున్నా రని, హెచ్‌కేఆర్ రోడ్ లైన్స్ నిర్వాహకు లకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవ డంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.